జల్సాల కోసం చోరీల బాట

- జైలులో కలిసి.. ముఠా కట్టి..
- అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు
- పట్టుబడిన నలుగురు
- వీరిలో ఇద్దరు ఉన్నత విద్యావంతులు
- రూ.7.74 లక్షల సొత్తు స్వాధీనం


నిందితులను, స్వాధీనం చేసుకున్న సొత్తును మీడియాకు చూపుతున్న డీఎస్పీ మాధవరెడ్డి, సీఐ కొండలరావు

అమలాపురం టౌన్: జైలు జీవితం ఆ నలుగురినీ స్నేహితులను చేసింది. అప్పటి వరకూ ఒక్కొక్కరుగా అనేక నేరాలకు పాల్పడి వారు.. శిక్షా కాలం ముగిశాక ముఠాగా ఏర్పడ్డారు. ఉమ్మడిగా చోరీలు మొదలు పెట్టారు. అటు హైదరాబాద్.. ఇటు మన రాష్ట్రంలోనూ అనేక చోరీలకు పాల్పడ్డారు. తీగ లాగితే డొంక కదిలినట్లు అమలాపురంలో గత ఏడాది అక్టోబర్‌లో చేసిన ఓ ఇంటి దొంగతనం దర్యాప్తులో ఈ అంతర్రాష్ట్ర దొంగల ముఠా గుట్టు రట్టయింది. పట్టణ పోలీసులు శుక్రవారం సాయంత్రం అమలాపురంలో ఈ ముఠాను పట్టుకున్నారు. ఈ వివరాలను డీఎస్పీ వై.మాధవరెడ్డి, పట్టణ సీఐ ఎస్‌సీహెచ్ కొండలరావు, ఎస్సై ప్రభాకర్ శనివారం ఉదయం పట్టణ పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.

వారి కథనం ప్రకారం.. రాజమహేంద్రవరానికి చెందిన గొర్రెల చినబాబు, టేకుమూడి దుర్గాప్రసాద్, ఉప్పులూరి భాస్కర శివరాజు, ఒక బాలుడు ఈ ముఠాలో ఉన్నారు. ఈ నలుగురూ చెడు వ్యసనాలకు లోనై, ఇంటి దొంగతనాలను ఆదాయ మార్గంగా ఎంచుకున్నారు. అలా వస్తున్న డబ్బులతో జల్సాలు చేస్తున్నారు. అనువైన ఇళ్లను ఎంపిక చేసుకుని, చోరీలకు పథకం వేస్తారు. ఈ ముఠాలోని చినబాబు బీటెక్ చదివి, మెడికల్ రిప్రజెంటేటివ్‌గా కూడా పని చేశాడు. ఉప్పులూరి భాస్కర శివరాజు దివ్యాంగుడు. ఇతడు ఎల్‌ఎల్‌బీ చదువుతున్నాడు. టేకుమూడి దుర్గాప్రసాద్ ఆటో డ్రైవర్. ఈ ముఠాలోని బాలుడికి కూడా అనేక నేరాలతో సంబంధాలున్నాయి. వీరిలో ఒక్కొక్కరిపై 5 నుంచి 15 చోరీ కేసుల వరకూ ఉన్నాయి. అమలాపురం పట్టణ పోలీసు స్టేషన్‌లో 5, రాజోలులో 1, పెరవలి 1, ఏలూరు 1, నర్సీపట్నం 1, దువ్వాడ 2, విశాఖపట్నం మువ్వలవానిపాలెం 1, హైదరాబాద్ ఎల్‌బీ నగర్ పోలీస్ స్టేషన్‌లో 2 చొప్పున కేసులు ఈ ముఠాపై ఇప్పటికే నమోదయ్యాయి. వీరు పలు కేసులలో శిక్షలు కూడా అనుభవించారు. ఈ కేసులతో పాటు రాజానగరం, రాజమహేంద్రవరం, ధవళేశ్వరం, కడియం, పెద్దాపురం, రావులపాలెం, పి.గన్నవరం, కొత్తపేట, అనపర్తితో పాటు పశ్చిమ గోదావరి జిల్లా తణుకు, తాడేపల్లిగూడెం పోలీసు స్టేషన్లలో కూడా ఈ ముఠాపై చోరీ కేసులు ఉన్నాయి. ఈ ముఠా నుంచి పోలీసులు 56.7 గ్రాముల బంగారు నగలు, 3.150 కేజీల వెండి వస్తువులు, రూ.20 వేల నగదు, రెండు మోటారు సైకిళ్లు, రూ.1.84 లక్షల విలువైన ఇతర సామగ్రి కలిపి మొత్తం రూ.7.74 లక్షల సొత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను శనివారం అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. ముఠాను చాకచక్యంగా పట్టుకున్న సీఐ, ఎస్సై, సిబ్బంది, క్లూస్ టీములను జిల్లా ఎస్పీ సీహెచ్ సుధీర్‌కుమార్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

ఏనాడూ పోరాడని వ్యక్తి విమర్శలు చేయడమా

సూర్యనారాయణ వైఖరిపై ఏపీ ఎన్‌జీవో జిల్లా సంఘం ఆగ్రహం


అత్యవసర సమావేశంలో మాట్లాడుతున్న ఏపీఎన్‌జీవో అసోసియేషన్ నేతలు

కాకినాడ సిటీ: నిరంతరం ఉద్యోగుల ప్రయోజనాలు, హక్కుల సాధనకు పోరాడుతున్న తమ సంఘాన్ని ఏపీ జీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు కేఆర్ సూర్యనారాయణ విమర్శించడాన్ని ఏపీ ఎన్‌జీవో సంఘం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కార్యవర్గం తీవ్రంగా ఖండించింది. కాకినాడలోని ఏపీ ఎన్‌జీవో భవన్‌లో జిల్లా కార్యవర్గం అత్యవసర సమావేశం శనివారం సాయంత్రం నిర్వహించారు. ఇందులో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు. సూర్యనారాయణ అడ్డదారుల్లో రూసా రూల్స్‌కు విరుద్ధంగా సంఘానికి గుర్తింపు తెచ్చుకుని, ఉద్యోగుల సమస్యలపై పోరాడకుండా.. 70 ఏళ్ల చరిత్ర ఉన్న ఏపీ ఎన్‌జీవో సంఘాన్ని విమర్శించడం ఎంతవరకూ సమంజసమని నేతలు ప్రశ్నించారు. ఎన్‌జీవో సంఘం పూర్వ నేతలు సాధించిన కారుణ్య నియామకం జీవోతో ఉద్యోగం పొంది, ఆ ఫలాల్ని అనుభవిస్తూ అదే సంఘాన్ని విమర్శించడం ఆయన విజ్ఞతకే వదిలి పెడుతున్నామని పేర్కొన్నారు. ఏపీ ఎన్‌జీవో సంఘం అహర్నిశలూ ఉద్యోగుల ప్రయోజనాల పరిరక్షణకు, హక్కుల సాధనకు పోరాడుతుందని చెప్పారు. ఏడాదిగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవులు, జీపీఎఫ్ లోన్లు, కరువు భత్యం చెల్లించాల్సిందిగా ప్రభుత్వాన్ని తమ సంఘం డిమాండ్ చేసిందన్నారు. ఏపీ ఎన్‌జీవో అసోసియేషన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు జి.రామ్మోహనరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, కోశాధికారి వై.పద్మమీనాక్షి, సహాధ్యక్షులు ఎం.వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు సరెళ్ల చంద్రరావు, కేవీఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

WANTED
- IT Executives-3 (Graduate)
- Staff Nurses-20 (BSc Nursing or GNM)
- Insurance & Billing Executives-3 (Graduate)
- Pharmasists-5 (B Pharmacy)
- Duty Doctors-5 (MBBS)
- Marketing Executives-10 (Graduate)
- Receptionist-5 (Graduate)
- Coordinators-5 (Graduate)

Please attend an Interview at Delta Hospitals with relevant certificates on 23-01-2023 between 10 A.M & 3 P.M
DELTA HOSPITALS
#81-51-08/1, NH-16, Venkateswara Nagar, Rajamahendravam,
Cell: 94414 88188

SPOT ADMISSIONS
B. PHARMACY
Bachelor of Pharmacy
PHARM-D
Doctor of Pharmacy
EAPCET CODE : PYDP
PLACEMENT 100% RECORD
2022 PASSOUTS
Other Courses Offered : M. Pharmacy and Pharm-D (PB)
Spot Admissions from 21st to 25th January 2023
Hostel for Boys & Girls with spacious AC & Non AC rooms, Attached bathrooms, individual wardrobes, reading room, GYM, Wifi, Hygienic homely food
జిల్లా అంతటా బస్సు సౌకర్యం కలదు
ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆమోదం, ఆంధ్ర యూనివర్సిటీ గుర్తింపు పొందిన విద్యాసంస్థ
మేనేజ్మెంట్ సీట్ వివరాలకు సంప్రదించవలసిన
7382251823, 7382315999
PYDAH COLLEGE OF PHARMACY
KAKINADA-YANAM ROAD, PATAVALA EAST GODAVARI, ANDHRA PRADESH
www.pydahgroup.com

కబడ్డీ పోటీలు ప్రారంభం


పోటీలను ప్రారంభించిన జెడ్పీటీసీ ప్రసన్నకుమారి

మలికిపురం: మండలంలోని గూడపల్లి పల్లిపాలెంలో శనివారం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. జెడ్పీటీసీ సభ్యురాలు బల్ల ప్రసన్నకుమారి ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. గ్రామ కంతలేశ్వరి అమ్మవారి యూత్ ఆధ్వర్యంలో జరుగుతున్న పోటీల ప్రారంభంలో ఎస్సై హరికోటి శాస్త్రి, సర్పంచ్ పెచ్చెట్టి నరసింహస్వామి, ఎంపీటీసీ కొల్లు నరసింహారావు, సంఘ అధ్యక్షులు గోసంగి శ్రీను, అర్థాని రంగ ప్రసాద్, కొల్లు శ్రీనివాసరావు, కుక్కల విష్ణుమూర్తి, కొప్పాడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

'గంగుమళ్ల'కు సత్కారం

అయినవిల్లి: కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు రిజర్వేషన్లు సాధించేందుకు కాపునాడు వేదికగా తన శక్తివంచన లేకుండా పోరాటం చేస్తానని జాతీయ కాపునాడు ఉపాధ్యక్షుడు గంగుమళ్ల శ్రీనివాస్ అన్నారు. శనివారం కె.జగన్నాథపురంలో కాపు యువత ఆయనను దుశ్శాలువ, పూలమాలతో సత్కరించారు.

నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

ఆలమూరు: స్థానిక పెద్దకాలువ రోడ్డులో చేపట్టిన వైఎస్సార్-జగనన్న కాలనీలను త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కొత్తపేట గృహనిర్మాణశాఖ డీఈ జీఎస్ ప్రసాద్ అన్నారు. కాలనీలో జరుగుతున్న నిర్మాణాలను శనివారం జేఈ దర్నాల శ్రీనివాసుతో కలసి ఆయన పరిశీలించారు. కాలనీలో 153 ఇళ్ల నిర్మాణం చేపట్టగా అందులో 15 ఇళ్లు నిర్మాణం ప్రారంభించలేదని, మరొక 26 ఇళ్లు పునాది దశలో నిలిచిపోయాయని అధికారులు గుర్తించారు. మార్చి నెలాఖరు నాటికి గృహాలన్నింటిని పూర్తి చేసి సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం కావాలని డీఈ ప్రసాద్ పిలుపునిచ్చారు. వీవీఎస్ ప్రసాద్, పి.సత్యశ్రీనివాసు పాల్గొన్నారు.

అనంతపురంలో ప్రతాప్ పుట్టినరోజు వేడుకలు

సఖినేటిపల్లి: మండలంలోని వీవీ మెరకకు చెందిన శ్రీశ్రీ కళావేదిక అంతర్జాతీయ చైర్మన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ పుట్టినరోజు వేడుకలు శనివారం అనంతపురం జిల్లాలో వేదిక ప్రతినిధులు నిర్వహించారు. ఆ ప్రాంతంలో జరిగిన సాహిత్య కార్యక్రమాల అనంతరం ఈ వేడుకలు చేశారు. సేవల్లో భాగంగా అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి వద్ద అన్నదానం జిల్లా కార్యవర్గం నిర్వహించింది. అలాగే మరో ప్రాంతంలో పేదలకు రగ్గులు, ఫ్రూట్స్, బిస్కట్లు సదరు వేదిక ప్రతినిధులు పంపిణీ చేశారు. వీటితో పాటు తిరుపతి జిల్లా శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యాన విశ్వం ఉన్నత పాఠశాలలో కూడా డాక్టర్ ప్రతాప్ పుట్టినరోజు వేడుకలు చేశారు.

55 వేల మందికి టెన్త్ స్టడీ మెటీరియల్


స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్మన్ విప్పర్తి

పి.గన్నవరం: ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో రూ.1.2 కోట్ల వ్యయంతో 55 వేల మంది పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నామని జెడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు తెలిపారు. మండలంలోని 766 మంది పదో తరగతి విద్యార్థులకు ఆయన ×జగనన్న విద్యాభారతి× స్టడీ మెటీరియల్ పుస్తకాలను శనివారం పంపిణీ చేశారు. పి.గన్నవరం జెడ్పీ హైస్కూలులో ఎంఈఓ కోన హెలీనా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వేణుగోపాలరావు మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదువుకుని మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. ఎంపీపీ అంబటి భూలక్ష్మి, తహసీల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీఓ టీఎస్ వెంకటాచార్య, సర్పంచ్, ఎంపీటీసీ సమాఖ్యల అధ్యక్షులు తోలేటి బంగారునాయుడు, ఆదిమూలం సూరయ్యకాపు, ఎస్ఎంసీ చైర్మన్ గూటం శ్రీనివాసరావు, సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ రాష్ట్ర నాయకుడు అడ్డగళ్ల వెంకట సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమ సమస్యల పరిష్కారానికి కృషి


అంబాజీపేటలో తెల్లదోమ నివారణ బదనికలను పరిశీలిస్తున్న శశిభూషణ్‌రెడ్డి

మామిడికుదురు/మలికిపురం: చిన్న తరహా పరిశ్రమల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు వంగిపూడి శశిభూషణ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన పెదపట్నంలంకలో ఉన్న శ్రీసాయి లక్ష్మీ క్వాయర్ పరిశ్రమను పరిశీలించారు. ఈ సందర్భంగా శశిభూషణ్‌రెడ్డి మాట్లాడుతూ చిన్న తరహా పరిశ్రమల నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. ఎఫ్‌పీఓ వేగి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు పాల్గొన్నారు.

తెల్లదోమ తీవ్రతను కేంద్రానికి వివరిస్తా

అంబాజీపేట: కొబ్బరి తోటలతో పాటు ఇతర పంటలను ఆశించి నష్టపరుస్తున్న తెల్లదోమ తీవ్రతను కేంద్ర ప్రభుత్వానికి వివరించి వాటి నివారణకు చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తానని బీజేపీ రాష్ట్ర కిసాన్ మోర్చ అధ్యక్షుడు వి.శశిభూషణ్‌రెడ్డి తెలిపారు. అంబాజీపేట గోదావరి ఇంటిగ్రేటెడ్ ఫార్మర్స్ ట్రేడింగ్ అండ్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బయోకంట్రోల్ ల్యాబ్‌ను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం తెల్లదోమ నివారణకు బదనికలను పరిశీలించారు. ఆయన వెంట బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్‌కుమార్, రాష్ట్ర కోకోనట్ సెల్ కన్వీనర్ గనిశెట్టి అరవింద్, గోకరకొండ గంగన్న తదితరులు ఉన్నారు.

శ్మశానవాటికలకై స్థలాల పరిశీలన

పి.గన్నవరం: మండలంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల శ్మశాన వాటికల కోసం రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు శనివా రం శనివారం స్థలాలను పరిశీలించారు. బెల్లంపూడి, తాటికాయలవారిపాలెం, ఎల్.గన్నవరం, మొండెపులంక, నాగుల్లంక, వాడ్రేవుపల్లి, మానేపల్లిల్లో స్థల పరిశీలన చేశారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నర్సింహారావు, హెడ్‌వర్క్స్ ఏఈలు ప్రసాద్‌బాబు, టీవీఎస్ఎన్ మూర్తి, ఏఆర్‌ఐ తులసీరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

శనైశ్చర క్షేత్రానికి భక్తుల తాకిడి

కొత్తపేట: శనిదోష నివారణకు ప్రసిద్ధి చెందిన మందపల్లి ఉమా మందేశ్వర (శనైశ్చర) క్షేత్రానికి ప్రతి శనివారం కంటే ఈ వారం భక్తుల తాకిడి పెరిగింది. శనివారం-అమావాస్య కలసి రావడం, సంక్రాంతి అనంతరం రాశులు మారడం, పలు రాశుల వారికి జాతకరీత్యా శనిదోషం ఏర్పడటం వంటి కారణాలతో ఈ శనివారం ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రతివారం సుమారు వెయ్యి నుంచి 1200 మంది భక్తులు వస్తుండగా ఈ వారం సుమారు 6 వేల మంది భక్తులు వచ్చి స్వామికి ప్రత్యేక పూజలు, తైలాభిషేకాలు నిర్వహించారు. వివిధ రూపాల్లో టిక్కెట్ల ద్వారా రూ.2,80,877 ఆదాయం వచ్చినట్టు ఏసీ అండ్ ఈఓ సింగం రాధ తెలిపారు.

పార్కింగ్‌కు స్థల పరిశీలన

సఖినేటిపల్లి: అంతర్వేదిలో రానున్న స్వామి తీర్థమహోత్సవాలకు తరలి వచ్చే భక్తుల వాహనాలకు సంబంధించి పార్కింగ్ స్థలాలు ఎంపికకు శనివారం అధికారులు మెరక వీధిలో పరిశీలించారు. ఈ మేరకు డీఎల్పీవో మల్లికార్జునరావు, ఎంపీడీవో జి.భీమారావు, ఎస్సై అడపా ఫణిమోహన్, సర్పంచ్ కొండా జాన్‌బాబు ఆయా పార్కింగ్ స్థలాల ప్రాంతాల్లో పర్యటించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థలాలకు ఇన్‌లెట్, అవుట్‌లెట్ కూడా ఏర్పాటు చేసే దిశగా వారు చర్చించారు. పరిశీలనలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

మలికిపురం: మండలంలోని బట్టేలంకలో ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బండారు రామారావు కుటుంబానికి శివకోటి తెలగ సంక్షేమ సంఘం ద్వారా ఆర్థిక సాయం అందించారు. సంఘం నుంచి రూ.10 వేలు, సభ్యులు బోనం సాయి రూ.5 వేలను ఆర్థిక సాయం అందించారు. శనివారం బట్టేలంకలో బాధిత కుటుంబానికి సంఘ సభ్యులు నగదును అందించారు. కార్యక్రమంలో తులా సత్యనారాయణ, కుంపట్ల చిన్నారి, దూది స్వామి, బోనం సాయి. రేకపల్లి వేణు, నామన నాగ భూషణం తదితరులు పాల్గొన్నారు.

ఊబలంకలోఅనారోగ్య బాధితుడికి..

రావులపాలెం: మండలంలోని ఊబలంక గ్రామానికి చెందిన చింతా చక్రధర్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు. ఇటీవల వీరు నివాసం ఉంటున్న ఇల్లు అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. విషయం తెలుసుకున్న రావులపాలేనికి చెందిన కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ సభ్యులు బాధితుడికి శనివారం రూ.10 వేలు నగదు ఆర్థిక సాయంగా అందజేశారు. చక్రధర్‌కు నాలుగేళ్ల క్రితం పెరాలసిస్ స్ట్రోక్ రావడంతో పాటు, బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ సమస్యతో బాధపడుతున్నాడు. ఈవిషయం తెలియడంతో కాశీ అన్నపూర్ణాదేవి సేవా సంస్థ సభ్యుల నుంచి సేకరించి నగదును ఊబలంకలో చక్రధర్ నివాసం ఉంటున్న కమ్యూనిటీ భవనం వద్దకు వెళ్లి అందజేసినట్టు సేవా సంస్థ సభ్యులు తెలిపారు.

వ్యక్తిపై కేసు

అయినవిల్లి: వివాహితతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై శనివారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్.నాగేశ్వరరావు తెలిపారు. అయినవిల్లి మండలం తొత్తరమూడికి చెందిన కడలి శ్రీధర్ మండలంలోని మాగాంకి చెందిన వివాహిత తనతో అసభ్యకరంగా ప్రవర్తించాడని అయినవిల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

బస్టాండ్‌లో ఖాళీ స్థలం లీజుకు

అంబాజీపేట: అంబాజీపేట ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలాన్ని 15 ఏళ్ల కాలానికి అద్దె ప్రాతిపదికన లీజుకు ఇవ్వనున్నట్లు అమలాపురం ఆర్టీసీ డిపో మేనేజర్ సీహెచ్ సత్యనారాయణ మూర్తి శనివారం తెలిపారు. లీజుకు సంబంధించి టెండర్లు పిలుస్తామని, టెండర్ ఫారములు ఆర్టీసీ వెబ్ సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఔత్సాహిక వ్యాపార వేత్తలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని డిపో మేనేజర్ కోరారు.

కానిస్టేబుల్ పరీక్షకు దీప్తి కళాశాల ఎంపిక

మామిడికుదురు: పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షకు స్థానిక దీప్తి జూనియర్ కళాశాలను కేంద్రంగా ఎంపిక చేశారు. ఈ కేంద్రంలో జరిగే పరీక్షకు 300 మంది విద్యార్థులను కేటాయించారు. 230 మంది పురుషులు, 70 మంది మహిళలు ఇక్కడ పరీక్షకు హాజరుకానున్నారు. పరీక్ష జరిగే దీప్తి కళాశాలను రాజోలు సీఐ ఎం.శేఖర్‌బాబు, ఎస్సై షేక్ జానీబాషా శనివారం పరిశీలించి అక్కడి ఏర్పాట్లను పర్యవేక్షించారు. పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని నగరం ఎస్సై జానీ బాషా తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్, ఫొటో గుర్తింపు కార్డు, బ్లూ లేదా బ్లాక్ పెన్ను తీసుకు రావాలన్నారు. ఏవిధమైన ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించేది లేదని ఎస్సై పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం

మామిడికుదురు: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై విస్తృతంగా ప్రచారం నిర్వహించి బీజేపీని గ్రామస్థాయిలో బలోపేతం చేసే దిశగా కార్యాచరణ చేపట్టామని ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీవేమా పేర్కొన్నారు. స్థానికంగా జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశానికి మండల శాఖ అధ్యక్షుడు మెండా ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన వేమా మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మద్య నిషేధం అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో చట్ట సభల్లో బీజేపీ లేనప్పటికీ ప్రజాసభల ద్వారా సమస్యలపై నిత్యం ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నామన్నారు. పార్టీ నేతలు కంకిపాటి సుబ్బారావు, నన్నేషా హుస్సేన్, సాధిక్, పసుపులేటి మహలక్ష్మీరావు, కటికిరెడ్డి గంగాధరం, కె.తమ్మయ్యనాయుడు పాల్గొన్నారు.

టీడీపీ విమర్శలు అర్థరహితం

మలికిపురం: వైఎస్సార్ సీపీపై టీడీపీ చేస్తున్న విమర్శలు అర్థరహితమని లక్కవరం గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ నాయకుడు ముదునూరి సత్య సీతారామరాజు పేర్కొన్నారు. గ్రామాల్లో సంక్షేమ పథకాలు అవినీతి రహితంగా అమలు జరుగుతుంటే టీడీపీ నేతలు ఓర్వలేకపోతున్నారని అన్నారు. సంక్షేమం అంటే ఇదీ అని చూపించిన ఏకైక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. తెలుగుదేశం పాలనలో జన్మభూమి కమిటీల ద్వారా అవినీతి జరిగేదన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రాంతీయ కార్యాలయం - కాకినాడ, డోర్ నెం.13-1-61/61/1, కాత్యాయని కాంప్లెక్స్, 2వ అంతస్తు, మెయిన్‌రోడ్, కాకినాడ.

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)ల నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం. 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు)

[illegible] ... తేది: 23-02-2023 న అమ్మకం చేయుటకు నిర్ణయించినారు.

ఇ-వేలం తేది & సమయం: 23-02-2023, ఉ॥ 11.00 గం॥ నుండి మ॥ 03.00 గం॥ వరకు
ధరావత్తు సమర్పించుటకు చివరి తేది: 22-02-2023

UMFB, తిలక్ స్ట్రీట్, కాకినాడ (మొబైల్: 92901 65527)

1. [illegible] ... బకాయి మొత్తం: తేది. 01.12.2021 నాటికి రూ.1,18,23,756.15/- ... [illegible]
రిజర్వుధర: రూ.98,98,000/- ధరావత్తు: రూ.9,89,800/- బిడ్ పెంపుదల: రూ.40,000/-
[illegible]
రిజర్వుధర: రూ.32,93,000/- ధరావత్తు: రూ.3,29,300/- బిడ్ పెంపుదల: రూ.20,000/-

స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)/రూల్ 9(1)ల ప్రకారం చట్టబద్ధమైన 30 / 15 రోజుల విక్రయ నోటీసు
[illegible]
అమ్మకం యొక్క సవివరమైన, నియమ నిబంధనల కోసం ఈ వెబ్‌సైట్స్ www.unionbankofindia.co.in or https://ibapi.in/Sale_Info_Home.aspx
మరియు ఇ-వేలం పోర్టల్: వెబ్‌పోర్టల్: https://www.mstcecommerce.com/auctionhome/ibapi లో సందర్శించగలరు
తేది: 21-01-2023, ప్రదేశము: కాకినాడ
సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఇ-వేలం అమ్మకం ప్రకటన (స్థిరాస్తుల అమ్మకం కొరకు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) నిబంధనలతో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ వేలం అమ్మకం నోటీసు
[illegible] ... ఈ-వేలం వెబ్‌సైట్ https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp ... తేది. 23-02-2023 ... https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp ... MSTC ... NEFT/RTGS/NET BANKING/UPI ... NEFT/RTGS ... www.unionbankofindia.co.in/english/TendelViewAllAuction.aspx https://ibapi.in/Sale_Info_Home.aspx [illegible]

ప్రకాష్‌నగర్ బ్రాంచ్ (04461), రాజమండ్రి
వెంకటేశ్వర ఫైనాన్స్ దగ్గర, ప్రకాష్‌నగర్, రాజమండ్రి, తూ.గో.జిల్లా, ఆం.ప్ర, టెలి ఫోన్ నెం.: 0883-2465167, 0883-2442262. ఇ-మెయిల్ : Ubin0804461@unionbankofindia.bank
1. [illegible] ... బకాయి మొత్తం : తేది.31-12-2022 నాటికి రూ.1,04,67,003.05 పై. ... [illegible]
రిజర్వు ధర : రూ.39,00,000/- ధరావత్తు : రూ. 3,90,000/- బిడ్ పెంపుదల : రూ. 30,000/-

కటారీనగర్ బ్రాంచ్
డి.నెం.75-3-3, ఏ.వి.అప్పారావు రోడ్డు, రాజమండ్రి - 533103. టెలి ఫోన్ నెం.: 0883-2467655, 2437694. ఇ-మెయిల్: Ubin0802514@unionbankofindia.bank
2. [illegible] ... బకాయి మొత్తం : తేది. 31-12-2022 నాటికి రూ. 38,48,858.35 పై. ... [illegible]
రిజర్వు ధర : రూ.30,50,000/- ధరావత్తు : రూ. 3,05,000/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-
3. [illegible] ... బకాయి మొత్తం : తేది.31-12-2022 నాటికి రూ.32,40,989.14 పై. ... [illegible]
రిజర్వు ధర : రూ.31,00,000/- ధరావత్తు : రూ. 3,10,000/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-

ఇ-వేలం తేది & సమయం : 23.02.2023 తేదీన ఉదయం 11.00 గం. నుండి సాయంత్రం 5.00 గం.ల వరకు
(10 నిమిషాల అపరిమిత ఆటో పొడిగింపుతో)
ఈ-వేలం వెబ్‌సైట్ : https://www.mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp
అమ్మకం యొక్క పూర్తి సవివరమైన నియమ నిబంధనల కొరకు దయచేసి ఏర్పాటు చేసిన లింక్ www.unionbankofindia.co.in/english/TendelViewAllAuction.aspx లేదా https://ibapi.in/Sale_Info_Home.aspx సందర్శించగలరు.
తేది : 20.01.2023
సం/- అధీకృత అధికారి, సర్ఫేసి చట్టం 2002 క్రింద, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్లుప్తంగా

ఆలయ సిబ్బందికి దుస్తుల పంపిణీ



అంతర్వేదిలో దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు

సఖినేటిపల్లి: అంతర్వేది దేవస్థానంలో శనివారం ఏటా ఇచ్చే మాదిరిగా దాతల సహకారంతో రూ.లక్ష విలువైన దుస్తులను ఉచితంగా రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ఆలయ అర్చకులు, అన్నదాన, గోశాల సిబ్బందికి, పారిశుధ్య కార్మికులకు పంపిణీ చేశారు. శనివారం ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా వీటిని ఇచ్చారు. వస్త్రదానానికి సహకరిస్తున్న దాతలు తమ్మా మూర్తి, డాక్టర్ కె.శ్రీనివాస్, కోనేరు రామారావు, నర్సరీ నాని, గోశాల సోమశేఖర్, డాక్టర్ వీరాస్వామిలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు. ఆలయ అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ, సర్పంచ్‌లు కొండా జాన్‌బాబు, ఒడుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

మలికిపురం: గ్రామంలో వేంచేసిన షిర్డీ సాయిబాబా ఆలయం వద్ద శనివారం సాయి నామస్మరణతో మార్మోగింది. స్థానిక షిర్డీసాయి బాబా ఆలయంలో 24వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక అభిషేకానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. భక్తులంతా తమ స్వహస్తాలతో బాబాకు అభిషేకం చేశారు. ఉదయం ఆరు గంటల నుంచి పాల్గొని అభిషేకం నిర్వహించారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఉదయం 6 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ ఆలయ ప్రాంగణంలో భక్తులతో ప్రత్యేక పూజలు జరిగాయి. రాజోలు ఎమ్మెల్యే రాపాక వర ప్రసాదరావు పాల్గొని ప్రత్యేక పూజల చేశారు. కార్యక్రమంలో నాయకులు కేవీ చంటి రాజు, మండల పార్టీ అధ్యక్షుడు ముత్యాల కాశీ, గెద్దం తులసీ భాస్కరరావు, ముదునూరి గంగ రాజు, గోపాల రాజు, కనుమూరి సుబ్రహ్మణ్యేశ్వర వర్మ, కోళ్ళ వేణుప్రసాద్, కొల్లాబత్తుల అశోక్‌కుమార్ తదితరులు కార్యక్రమం ఏర్పాట్లు పర్యవేక్షించారు.

వాహనదారులకు దుస్తుల పంపిణీ

సఖినేటిపల్లి: అంతర్వేది దేవస్థానంలోని వాహనదారులకు ఉండికి చెందిన నల్లా విజయలక్ష్మి చారిటబుల్ ట్రస్టు శనివారం దుస్తులను పంపిణీ చేసింది. ఈ మేరకు ఆలయంలో ట్రస్టు చైర్మన్ నల్లా సత్యకృష్ణ కిరణ్ ప్రసాద్ వీటిని ఆలయ ప్రాంగణంలో అందజేశారు. ఏటా కల్యాణోత్సవాల్లో పాల్గొనే వాహనదారులకు తెలుపు రంగు ఫ్యాంటు, షర్టు బిట్ ఇస్తున్నట్టు ఆయన అన్నారు. సర్పంచ్ ఒడుగు శ్రీనివాస్, ఆలయ సిబ్బంది రాజు, శ్రీనివాస్, సత్యమూర్తి, నరసింహ, సేవా బృందం మెంబర్లు బీహెచ్ సత్యనారాయణ, నాగబాబు పాల్గొన్నారు.

పోలవరం ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా లక్ష్మీపతి

అలమూరు: మండల తహసీల్దార్‌గా గత రెండేళ్ల నుంచి పనిచేస్తున్న జి.లక్ష్మీపతిని పోలవరం ప్రాజెక్టు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. విలీన మండలాల్లో ఒకటైన వరరామచంద్రపురం యూనిట్-1లో ఇక నుంచి ఆయన బాధ్యతలు చేపట్టనున్నారు. ప్రభుత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి ప్రాజెక్టు అభివృద్ధికి తమవంతు కృషి చేస్తానన్నారు. నిర్వాసితులందరికి తగిన న్యాయం చేసే దిశగా చర్యలు చేపడతానన్నారు. పదోన్నతి పొందిన లక్ష్మీపతిని పలువురు రాజకీయ నేతలు, అధికారులు అభినందించారు.

మునేశ్వరరావు సేవలు అభినందనీయం

మలికిపురం: ఉత్సవాల సందర్భంగా చలివేంద్రాలు నిర్వహించడంతో పాటు, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న రిటైర్డ్ ఉద్యోగి సీహెచ్ నాగ మునేశ్వరరావు సేవలు అభినందనీయమని మోరి చేనేత సొసైటీ చైర్మన్ జాన శంకరరావు పేర్కొన్నారు. తూర్పుపాలెంలో చొల్లంగి తీర్థం నేపథ్యంలో భక్తులకు మునేశ్వరరావు ఏర్పాటు చేసిన ఉచిత చలివేంద్రంను శనివారం ఆయన ప్రారంభించారు. భక్తులకు మజ్జిగను అందించారు. ఆయన మాట్లాడుతూ జనరద్దీ సమయాల్లో ఇటువంటి చలివేంద్రాలు ప్రజలకు ఆసరాగా ఉంటాయన్నారు. చేనేత సంఘ నాయకులు పాల్గొన్నారు.

మాతాశిశు పోషణ

లక్ష్యంగా పని చేయాలి

సీడీపీఓ శారద

కొత్తపేట: ప్రతి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో మాతాశిశువుల సంపూర్ణ పోషణ లక్ష్యంగా అంగన్‌వాడీ కార్యకర్తలు పనిచేయాలని స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి (సీడీపీఓ) పి.శారద సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని శ్రీకృష్ణదేవరాయ సభా ప్రాంగణంలో ప్రాజెక్టు పరిధిలోని కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలతో సీడీపీఓ శారద సమీక్ష నిర్వహించారు. గత నెల పురోగతి, వచ్చేనెల ప్రణాళిక, తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. పాఠశాల కార్యకలాపాలు, పిల్లల పెరుగుదల, అభివృద్ధి పర్యవేక్షణ, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడం, ప్రీస్కూలు పిల్లలకు పీపీ-1, పీపీ-2 బుక్స్, పోషకాహారం, బడిమానేసిన 10 నుంచి 19 సంవత్సరాల అమ్మాయిలకు పోషకాహారం అందించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు.

పదోన్నతి పొందిన కార్యకర్తలకు ఘన సన్మానం

కోనసీమలో వివిధ ఐసీడీఎస్ ప్రాజెక్టుల నుంచి ఒక్కో అంగన్‌వాడీ కార్యకర్త సూపర్‌వైజర్‌గా పదోన్నతి పొందగా స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ముగ్గురు అంగన్‌వాడీలు సూపర్‌వైజర్లుగా పదోన్నతి పొంది, వివిధ మండలాలకు బదిలీ అయ్యారు. వారిలో కొత్తపేటకు చెందిన జి.నాగ శ్రీదేవి కపిలేశ్వరపురం, ఎం.జ్యోతి పి.గన్నవరం, ఆత్రేయపురం మండలం నార్కెడిమిల్లికి చెందిన ఎస్‌కే ఉన్నీసా అమలాపురం బదిలీ కాగా వారిని సీడీపీఓ శారద, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ లీడర్స్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అలాగే పి.గన్నవరం నుంచి కె.చంద్రకళ, రాయవరం నుంచి ఎస్‌కే ఫాతిమాబీబీ పదోన్నతిపై కొత్తపేట ప్రాజెక్టుకు బదిలీపై రాగా వారిని అభినందించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు జె.సుల్తానాబేగం, వి.కుమారి, జి.నాగవేణి, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ లీడర్స్ పాల్గొన్నారు.



కొత్తపేటలో పదోన్నతి పొందిన కార్యకర్తలను సత్కరిస్తున్న సీడీపీఓ శారద, లీడర్లు

కిక్కిరిసిన నల్లచెరువు వేంకటేశ్వరుని ఆలయం

అయినవిల్లి: మండలంలోని నల్లచెరువులో కొలువైన వేంకటేశ్వరస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసింది. స్వామికి ఆలయ ప్రధానార్చకుడు శ్రీనివాసాచార్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. స్వామిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామికి కానుకలు, మొక్కులు చెల్లించారు. చిన్నారులకు తులాభారం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామి అన్నప్రసాదం స్వీకరించారు.

ఘనంగా చండీహోమం

అలమూరు: మండలంలోని చింతలూరులో వేంచేసిన నూకాంబికా అమ్మవారి ఆలయ ఆవరణలో శనివారం వైభవంగా చండీహోమం జరిగింది. శ్రీశుభకృత్ నామ సంవత్సర పుష్యమాస అమావాస్యను పురస్కరించుకుని ఆలయ కమిటీ చైర్మన్ నూకపెయ్యి సూరిబాబు, ఈఓ ఉండవల్లి వీర్రాజు చౌదరి ఆధ్వర్యాన దేవదాయశాఖ ఈ హోమాన్ని నిర్వహించింది. ఆలయ కమిటీ ప్రతినిధులు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో వేంచేసిన వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవతామూర్తులను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. చింతలూరులో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన జరిగింది.

రాయితీపై బస్సుపాసులకు 30 దరఖాస్తులు

అయినవిల్లి: దివ్యాంగులకు ఆర్టీసీ 50 శాతం రాయితీపై బస్సు పాసులు అందిస్తున్నట్లు ఆర్టీసీ అమలాపురం ట్రాఫిక్ డిప్యూటీ సూపరింటెండెంట్ జి.సత్యవతి తెలిపారు. నేదునూరు గ్రామ పంచాయతీ కార్యాలయం పరిధిలో శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు.

దివ్యాంగులు ఆధార్, సదరం సర్టిఫికెట్ జిరాక్స్, పాస్‌పోర్టు సైజ్ ఫొటో, రూ.100 తీసుకురావాలన్నారు. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్ బస్సులకు ఈ ప్రయాణం వర్తిస్తుందని తెలిపారు. 30 మంది నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ గుమ్మడి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి గిడుగు సూర్యనారాయణమూర్తి తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న భద్రతా వారోత్సవాలు

అలమూరు: రహదారి భద్రతా నియమాలు పాటించకపోవడం.. నిర్లక్ష్యంగా మితిమీరిన వేగంతో వాహనాలను నడపటం తదితర కారణాల వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల అనేక కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. వాహనాలు నడిపేటప్పుడు కనీస జాగ్రత్తలు పాటించి పరిమిత వేగంతో పయనిస్తే ప్రమాదాలు చాలా వరకూ తగ్గుతాయనే పోలీసు, రవాణాశాఖ అధికారులు చెబుతున్నారు. రహదారి భద్రత వారోత్సవాలను పురస్కరించుకుని ఈనెల 18 నుంచి 24 వరకూ కొత్తపేట, పి.గన్నవరం, రాజోలు నియోజకవర్గాల్లోని వివిధ మండలాల్లో వాహనదారులకు, ప్రయాణికులకు, ఆటో, లారీ యజమానులకు పోలీసు, రవాణాశాఖ అధికారులు విరివిగా సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి రహదారి భద్రత నియమాలు ఆవశ్యకతను వివరిస్తున్నారు. జొన్నాడలో లారీ డ్రైవర్లకు పోలీసులు, రవాణాశాఖ అధికారులు రోడ్డు వారోత్సవాలలో భాగంగా అవగాహన కల్పించారు. కేంద్ర రోడ్డు రవాణా హైవే మంత్రిత్వశాఖ జాతీయ నేర గణాంక సంస్థ ఇటీవల ఇచ్చిన నివేదికలో రాష్ట్రంలో ప్రమాదాలు తక్కువగా ఉన్నాయని సూచిస్తుంది. 2021లో జాతీయ స్థాయిలో 4.12 లక్షల ప్రమాదాలు సంభవించగా రాష్ట్ర స్థాయిలో 21,556 ప్రమాదాలు సంభవించాయని తెలిపింది.



జొన్నాడలో లారీ డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న పోలీసు, రవాణాశాఖల అధికారులు

ఘనంగా ఊడుగులమ్మ తీర్థం

అలమూరు: మండలంలోని మోదుకూరులో వేంచేసిన గ్రామ దేవత ఊడుగులమ్మ తీర్థం శనివారం వైభవంగా జరిగింది. ఈ తీర్థానికి కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ పెంటపాటి శ్యామల, ఎంపీటీసీ చుండ్రు సునీత, పీఏసీఎస్ చైర్మన్ నల్లి రాజు, చుండ్రు శ్రీనివాసు, రాయుడు సుధాకర్ తదితరులు ఉన్నారు.



ఊడుగులమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

ప్రాజెక్టులతో విద్యార్థుల ప్రతిభకు పదును

మామిడికుదురు: విద్యార్థులు చేసే ప్రాజెక్టుల ద్వారా వారిలో నిగూఢంగా దాగి ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని తహసీల్దార్ సీహెచ్ నాగలక్ష్మమ్మ పేర్కొన్నారు. అప్పనపల్లికి చెందిన పసుపులేటి గుణసాత్విక్ రాజమహేంద్రవరం శ్రీచైతన్య టెక్నో స్కూల్‌లో సివిల్స్ బ్యాచ్ ద్వారా తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. సంక్రాంతి సెలవుల్లో సాత్విక్ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఇచ్చే అవార్డులపై ప్రాజెక్టు వర్క్ చేశాడు. ఈ ప్రాజెక్టు వర్కును శనివారం తహసీల్దార్‌కు సమర్పించాడు. ప్రాజెక్టు రిపోర్టును పరిశీలించిన తహసీల్దార్ విద్యార్థి సాత్విక్‌ను అభినందించారు. విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా ఆమె అభిలషించారు.



గుణసాత్విక్ ప్రాజెక్టు వర్కును పరిశీలిస్తున్న తహసీల్దార్ నాగలక్ష్మమ్మ

భక్తిశ్రద్ధలతో చొల్లంగి స్నానాలు

మలికిపురం: మండలంలో శనివారం చొల్లంగి తీర్థ మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పుపాలెం, పడమటిపాలెం, శంకరగుప్తం, చింతలమోరి తీరం వెంబడి సముద్రంతో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. తెల్లవారుజాము నుంచి అధిక సంఖ్యలో భక్తులు సముద్ర తీరానికి చేరుకున్నారు. తూర్పుపాలెం కొబ్బరితోటలో నిర్వహించిన చొల్లంగి తీర్థంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గూడపల్లిలో రక్తతుల్య నదిలో కూడా చొల్లంగి పుణ్యస్నానాలు జరిగాయి.



తూర్పుపాలెం బీచ్ వద్ద సముద్ర స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

PUBLIC NOTICE

Sri VEGIROUTHU RAMANJANEYULU, [illegible] Dr B.R. Ambedkar Konaseema District, [illegible] M/s. SHRIRAM FINANCE LTD., [illegible]

SCHEDULE OF THE PROPERTY: Dr. B.R. [illegible]

M. RAVI RAM, Smt. M. SRIDEVI
Advocates [illegible]

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

TUTION

■ ఇందు ట్యూషన్ మాస్టారు LKG నుండి 5వ తరగతి వరకు అన్ని సబ్జెక్ట్‌లకు, స్పోకెన్ ఇంగ్లీషు అందరి విద్యార్థులకు మ్యూజిక్ & డ్రాయింగ్ క్లాసులు కూడా కలవు. ✆ : 95738 16907 [R-5605]

DISTANCE EDUCATION

■ టెన్త్ ఇంటర్ వసిట్టింగ్ (రెగ్యులర్ ఇంటర్‌లో ఫెయిల్ అయినవారు కట్టుకొనే అవకాశం) డిగ్రీ, పీజీ, (సైన్స్ & ఆర్ట్స్) MBA, B.Li.Sc, M.Li.sc, ఎగ్జామ్స్ అన్నీ మా విద్యాసంస్థల్లో జరుగును. 100% పాస్, మా ఆఫీస్ & కాలేజ్ కాకినాడ దగ్గరలో గల గొల్లలపాలెం, కాకతీయ విద్యా సంస్థలు. 2023 - 2024 అడ్మిషన్స్ జరుగుచున్నవి. ఫోన్: 98495 82043, ఆత్రేయపురం ఫోన్: 83414 82043, రాజమండ్రి ఫోన్: 99494 82757 [V-1703]

Real Estate

REAL ESTATE

■ 5 సంగల వారంటీతో ఇండివిడ్యువల్ హౌస్ రాజమండ్రికి అతిదగ్గరలో RUDA లే అవుట్‌లో 165 చ॥గ॥లు 47 లక్షలు, 183 చ॥గ॥లు 57 లక్షలకే కట్టించి ఇవ్వబడును. శ్రీ వెంకాద్రి కన్‌స్ట్రక్షన్స్. ✆ : 98485 70099 [R-4989]

■ కాకినాడ భానుగుడి, 80 అ॥లు మిలటరీ రోడ్డులో దక్షిణం, స్మార్ట్ సిటీ 80 అ॥లు E/F కమర్షియల్ స్థలములు అమ్మకం. 5 బిల్డింగ్స్ సెంటర్, కన్నయ్యకాపు నగర్, సురేష్ నగర్, వాకలపూడి, ఉప్పాడ బీచ్ రోడ్డులో DTCP స్థలములు కలవు. Cont: P.A. స్వామి, సెల్ : 98481 07949. [R-189]

FLAT FOR SALE

■ పెద్దాపురం సుధ కాలనీలో 2 BHK ఫ్లాట్స్ 27 లక్షలకే కార్ పార్కింగ్‌తో అమ్మకమునకు కలవు. వివరములకు సంప్రదించండి. ✆ : 94403 03936 [R-384]

■ కొవ్వూరు సత్యవతినగర్‌లో కుబేరా ఎన్‌క్లేవ్ నందు 3BHK ప్రీమియం ఫ్లాట్స్ N/F రెడీ టు ఆక్యుపై లిఫ్ట్, కార్ పార్కింగ్ సౌకర్యంతో అమ్మకము. సంప్ర॥ 9143945678, 9490159505. [illegible]

HOUSE FOR SALE

■ ** బంగళా/గెస్ట్‌హౌస్-RJY పుణ్యక్షేత్రంలో 356 చ॥గ॥లో తూర్పు రోడ్‌తో G+1, 2400 Sft. లో నిర్మితమైన క్రొత్త 3BHK + పెంట్ హౌస్ రూ॥ 89 లక్షలకే ! ✆ : 94912 91376 [R-896]

■ ** సంక్రాంతి ఆఫర్ ** రూ॥ 27 నుంచి 45 లక్షల్లో నిర్మాణంలో ఉన్న 2 BHK ఇళ్ళు ADB రోడ్ (వెంకన్నపేట - సాక్షి ఆఫీస్ రోడ్)కు చేర్చి వున్న DTCP గోకులం లే అవుట్‌లో అమ్మకం. ✆ : 94912 91376 [R-897]

■ రాజమండ్రి వి.ఎల్.పురం చక్రధర హాస్పిటల్ ఆనుకొని వున్న డో.నెం .85-9-11/4లో గల 303 చ॥గ॥లో గల W/F బిల్డింగ్ అమ్మకమునకు కలదు. ✆ : 98493 99015 H [R-5465]

LAND FOR SALE

■ గోపాలపురం మండలం, చెరుకుమిల్లి గ్రామంలో హైవేకు అతి దగ్గరలో ఎ.7.74 సెంట్లు వ్యవసాయ భూమి బోరు (3 Inch Water) సౌకర్యంతో అమ్మకమునకు కలదు. ✆ : 89858 27040 [R-377]

■ కాకినాడ రూరల్ - కరప - పెనుగుదురు రోడ్డు నుంచి అర కిలోమీటర్ దూరంలో రెండు ఎకరాల వరి పొలం (ఎ.85 లక్షలు) అమ్మకమునకు కలదు. Cont: R.గంగాధర్ ✆ : 99480 12064 [R-1640]

■ అమలాపురం బస్టాండ్‌కు 2 కి.మీ దూరంలో కొత్త బండారులంక వైపు మెయిన్ రోడ్ నుంచి 100 అడుగుల దూరంలో వెస్ట్ ఫేస్ కార్నర్‌లో 4 1/4 సెంట్లు ఇంటి భూమి అమ్మకానికి కలదు. Cont: 99517 76601, 94948 92159. [C-781261]

SITE FOR SALE

■ కాకినాడ - సామర్లకోట మధ్య మాధవపట్నం సత్యనారాయణ నగర్ ఎలిమెంటరీ స్కూల్ వెనుక 247 చ॥గ॥ల S/F స్థలం అమ్మబడును. Cont: 98664 23223, 97059 58772 [R-1641]

■ రాజమండ్రి - బొమ్మూరు - రాజోలురోడ్ Govt Polytechnic ప్రక్క సందులోగల Bapi Raju Layout నందు 406 చ॥గ॥ East - South Facing స్థలం అమ్మకమునకు కలదు. ✆ : 63030 10781, 73823 35388 [R-928]

LEASE

■ Warehouse Available for Lease near Lanchester Road, Guntur, 16000 Sft. Space Situated on 7000 Sq. yards Land. Cont.: 8790205228 [HA-3268]

PLOT FOR SALE

■ రాజమండ్రి ఎయిర్‌పోర్ట్‌కి దగ్గరలోఊరుకి చేర్చి ఇల్లు ప్రక్కన రైతు వారిది 60 సెంట్లు ఇళ్ళ స్థలములకు అనువుగా వున్న స్థలం అమ్మకము. రైతుపాస్ ✆: 95155 39289 [R-5612]

■ రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ దగ్గర లేఅవుట్ 100 గజముల ఓపెన్ ప్లాట్లు 3,50,000/- రూ॥ లకే. సంప్ర: 9515382999. P [HA-792774]

■ కాకినాడ సర్పవరం ట్రస్ట్ హాస్పిటల్ వెనుక జనచైతన్య లే అవుట్‌లో W/F 209 చ॥గజాల స్థలం అమ్మకమునకు కలదు. Cont: 88971 19283 [R-1639]

■ ఊటీ (Ooty Tamilnadu) ఆహ్లాదకరమైన వాతావరణంలో 7 ఎకరాల భూమి లో ఇల్లు గెస్ట్ హౌసెస్ మరియు విల్లాలు కట్టుటకు అమ్మబడును. ఫోన్ : 9500108888. [HA-28277]

■ సత్తుపల్లికి 12km దూరంలో లింగగూడెం గ్రామం (చింతలపూడి మండలం)లో Main Road పై 45 సెం. ఇంటి స్థలం (1 BHK) అమ్మకానికి కలదు. సంప్రదించండి: 96525 35988 [HA-89754]

■ మా కస్టమర్లకు మిత్రులకు సంక్రాంతి శుభాకాంక్షలు, రాజమండ్రి పుణ్యక్షేత్రం & నామవరం దగ్గర RUDA అప్రూవ్ ప్లాట్స్ గజం.8999/-, సంప్ర: JK Infra ప్రాపర్టీస్.9985895972, 9392535454 [HA-1909]

TO-LET

■ కాకినాడ రమణయ్యపేట మురళీ ధరనగర్ 2వ వీధిలో 2BHK ఇల్లు అద్దెకు కలదు. ✆ : 98488 68357, 83286 89122 [R-4988]

■ RJY గాంధీపురం,3 పార్క్/బొల్లినేని హాస్పిటల్ దగ్గర M.K.సిగ్నేచర్‌లో, 2ndఫ్లోరు, NF, 3BHK కార్నర్ ఫ్లాట్, కప్బోర్డ్స్ కార్ పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు కలదు. ఎంప్లాయీస్‌కు ప్రాధాన్యత. 89196 77230 [G-5941]

Services

BUSINESS OFFER



■ అద్భుత వ్యాపార అవకాశం: నేస్తం బ్రాండ్ అగరబత్తికి ప్రాంతాల వారీగా డిస్ట్రిబ్యూటర్స్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత ఇవ్వబడును. ✆ : 87129 91488, 73864 95319 [R-379]

■ We Super Stockist of FMCG Products of Masalas & Deserts is looking for District wise Distributors in TS & AP. www.mleps.in Cont: 70329 43367 [Y-748948]




GOLD FINANCE



■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786661]

■ బంగారం బ్యాంక్సులో, ప్రైవేట్ సంస్థల్లో తనఖాలో ఉన్నవి విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతో, తనఖా ఇవ్వబడును. ✆ : 81795 84939 [R-5534]

HEALTH CARE



ఆయుర్వేదం

■ అన్ని రకముల మందులు, కీళ్ల నొప్పులు, ఉబ్బసం, చర్మ వ్యాధులు, పైల్స్, మధుమేహం, సెక్స్ సమస్యల ప్రభావవంతమైన ఫలితం, వాజీకరణం. డా॥ అశోక్ త్రిపాఠి-సెల్: 7738897455 [K-1141937]

OLD AGE HOME

■ కేర్ పెయిడ్ ఓల్డ్ ఏజ్ సీనియర్ సిటిజన్ హౌస్: కాకినాడలో నూతన ప్రారంభం. A/c, Non A/c రూమ్స్, వెజ్ & నాన్వెజ్ ఫుడ్, వాకింగ్ ట్రాక్ & స్విమ్మింగ్ పూల్ ప్రశాంతమైన వాతావరణంలో మీ కేర్ మా బాధ్యత 24×7 డాక్టర్ పర్యవేక్షణలో, ఫ్యామిలీతో వాచ్‌మెన్ కావలెను. ఉచిత వసతి. 73066 35539 [G-5934]

OLDAGE HOME

■ Tanmayee ఓల్డేజ్‌హోం, విజయవాడ, వృద్ధులు, అనారోగ్యముతో ఉన్నమీకుటుంబసభ్యులను మా హోంలో మాకుటుంబసభ్యులవలే చూసుకుంటాం . 8897730222, 7093911010, 9573000987. [HA-897]

FOR SALE



■ కాకినాడలో మేలుజాతి ఫుల్ క్వాలిటీ 4 నెల:ల వయస్సు HUSKY DOG పప్పీస్ అమ్మకమునకు & Open Top Jeep అమ్మకమునకు కలదు. ✆ : 99493 43008 [R-392]

Wanted

■ కాకినాడలో పనిచేయుటకు కారు డ్రైవర్లు కావలెను. సంప్రదించవలసిన ఫోన్ : 9848739200. [HA-8414]

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకోనుటకు వర్కర్స్, నర్సులు కావలెను, ఫ్రీ వసతి + భోజనం, జీ. 18k. ఏజెంట్ కమీషన్ 3k. ఫోన్ : 9640259988, 9640198899. [H-786821]

■ రాజమండ్రి, కాకినాడ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ మరియు సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ కావలెను. PF & ESI సౌకర్యం కలదు. ✆85004 98115, 98665 94189, 94913 46989 [R-1234324]

■ రాజమండ్రి Alcot Garden ILTD Junction వద్ద ఉన్న ప్రముఖ Milk Dairy నందు పనిచేయుటకు యువకులు కావలెను. Age: 20-40 సం॥, Qly: 10th Cont: ✆ : 90302 03050 [R-1188054]

■ కాకినాడ ఆఫీసులో పనిచేయుటకు ఆఫీస్ అసిస్టెంట్ & బిర్యాని, కర్రీస్ చేయుటకు వంటవారు & పొలం చేయుటకు మగ/ఆడ జంట కావలెను. ✆ : 99493 43008 [R-393]

■ NRI తల్లిదండ్రులను, వృద్ధులను వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు, ఆయాలు, కేర్‌టేకర్స్ M/F హెల్పర్లు కావలెను. Salary 14-20K వసతి + భోజనం కలదు. ✆ 91608 35559, 78158 35561 [B-781]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776043]

■ శ్రీమంతుల ఇళ్లల్లో ఇంటిపని, వంటపని, పిల్లలను, పెద్దలను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు కావలెను. జీ: 18,000/-. సంప్ర: 8885347730 / 8367645952 [H-792813]

■ హెర్బల్ న్యూట్రిషన్ క్లబ్/ సెంటర్‌లో (కాకినాడ ప్రాంతం) పనిచేయుటకు 1-3 సంవత్సరాలు అనుభవం కల కౌన్సిలింగ్ స్టాఫ్ కావలెను. వయసు: 20-28 స్త్రీ/పు జీతం + ఇన్సెంటివ్ Cont: 83282 30982 [R-1624]

■ VIP's ఇంట్లో పేషెంట్ ని చూసుకొవడానికి స్త్రీలు/ పురుషులు అర్జెంటుగా కావలెను, ఆయా, వార్డ్ బాయ్స్, నర్సులు, వంటవారు, Rmp. Dr. Q:5th-Degree, 10-30 వేల జీతం, భో+రూం ఫ్రీ, Hyd Ph: 7995374999 [HA-898]

■ Vij శ్రీనిధి హోంకేర్ నందు పనికి ఆయాలు, వార్డుబాయ్స్, నర్సులు బేబీకేర్, ఇంటి/వంట పనికి స్త్రీ / పు॥లు కావలెను, జీతం : 13-50k, రూం+ మీల్స్. ఫోన్ : 9515019926, 7989776351. [HA-10818]

■ అమ్మా ఓల్డేజ్ హోమ్ & హోమ్‌కేర్ నర్సింగ్ సర్వీసెస్: వృద్ధులను, పేషెంట్లను వారి ఇంటివద్దనే ఉంటూ పనిచేయుటకు నర్సులు & ఆయాలు M/F కావలెను. VJA ✆ 87907 87555, 73068 99899 [B-821]

■ విజయవాడలో A/c & Coolers రెంటల్ (towerac.com) కంపెనీకి A/c టెక్నీషియన్స్-3, డోర్ డ్రైవరు-3, హెల్పర్లు-5, జీతం: 18-25,000 ట్రైనింగ్/భోజనం/వసతి ఫ్రీ ✆ 90300 44646. [B-1226251]

■ పెద్దాపురం ATM నందు పనిచేయడానికి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వయస్సు పరిమితి లేదు. సంప్రదించండి : 93927 11998, 93967 11998. [P-1169147]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 90596 33520 [M-1190556]

■ పంజాగుట్టలో (HYD) పనిచేయుటకు డ్రైవర్స్, సూపర్వైజర్స్, బాయ్స్, & కిచెన్ లో పనిచేయుటకు నార్త్ ఇండియన్ వంట మాస్టర్స్ కావలెను, జీతం + వసతి+ భోజనం కలదు. ఫోన్ : 9949633117, 9848470329 [H-793307]

■ పంజాగుట్టలో (HYD) పనిచేయుటకు డ్రైవర్స్, సూపర్వైజర్స్, బాయ్స్, & కిచెన్ లో పనిచేయుటకు నార్త్ ఇండియన్ వంట మాస్టర్స్ కావలెను, జీతం + వసతి+ భోజనం కలదు. ఫోన్ : 9949633117, 9848470329 [H-793302]

■ ప్రముఖ కంపెనీకి సెక్యూరిటీ సూపర్‌వైజర్స్ & సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. బిక్కవోలు, నల్లమిల్లి, రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ ఏరియా & గోదావరి గేటు & సిటీపరిసర ప్రాంతాలకు, 8 గం॥ డ్యూటీ. ఫోన్ : 77020 95808, 90000 40439 [V-775082]

■ హైదరాబాద్‌లోని ఆప్తా హోంకేర్‌లో వృద్ధులను చూసుకోవడానికి 21-45 వయసు గల M/F Caretaker కావలెను. జీతం: 16-18 వేలు, భోజనం, వసతి, ఇన్సూరెన్సు గలవు. 9381848549 / 6300813664 [G-350]

■ షిర్డీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో పనిచేయుటకు లేడీ వార్డెన్స్, లేడీ సూపర్‌వైజర్స్, నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-10046]

■ వైజాగ్ ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుటకు కుక్స్, నర్సులు, కేర్‌టేకర్స్, ఆయాలు, వార్డ్ బోయ్స్ కావలెను. జీతం + వసతి + భోజనం కల్పించబడును. ఫోన్ : 92906 35086 [V-3840]

■ ప్రముఖ బ్యాంక్ సంస్థలో పనిచేయుటకు Male సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Age : 40 to 55, డ్యూటీ 8 గం॥ & 12 గం॥లు, స్థలం : కాకినాడ, అన్నవరం, జగ్గంపేట, పెద్దాపురం, ఏలేశ్వరం, రావులపాలెం. ఫోన్: 94948 28689 [V-5619]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-792805]

■ కాకినాడలో మా ఇంట్లోనే ఉండి వంట చేయుటకు ఏ బాదర బందీలేని 35 నుండి 55 సం॥ల లోపు వయస్సు గల స్త్రీ కావలెను. ✆ : 90638 51568, 73968 44153 [R-391]

■ Wanted Shipping Executive, Marketing Executive, Driver. Cont : Global Shipping, Beach Road, Kakinada Port Area. Email : globalshipcareindiagmail.com. Cell : 78931 18099 [V-3843]

■ అంజన్న హోమ్‌కేర్ పెద్దవారికి పేషెంట్ కేర్/ఇంటి/ వంటపని చేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 18,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో Hyd. Ph: 99665 68882, 99634 89661 [HA-900]

■ హెల్పర్లు కావలెను. జీతం: రోజుకు రూ.600/- నెలకు - రూ.18,000/- మరియు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. [R-186]

■ Req నర్స్ (బేబీ కేర్, క్రిటికల్ కేర్) జీతం రూ.35,000/- నుండి రూ.50,000/- పేషెంట్ కేర్ టేకర్(బేబీ కేర్, హౌస్ మెయిడ్) జీతం: రూ.14,000/- నుండి రూ.18,000/- స్థానం: హైదరాబాద్ Ph: 9642111811, 9642111711 [HA-89702]

■ సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం ఉన్నవారు మాత్రమే సంప్రదించండి. జీతం: రూ.20,000/- నుండి రూ.25,000/- వరకు. Cont: శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్ : హోండా టూ వీలర్స్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర, మెయిన్ రోడ్, కాకినాడ. [R-187]

■ కాకినాడ జయరాం హీరో వర్క్‌షాప్‌నందు పనిచేయుటకు సర్వీస్ సూపర్వైజర్స్ (పురుష) రిసెప్షనిస్ట్ (మహిళలకు మాత్రమే) మరియు స్పేర్ పార్ట్స్ సెక్షన్ నందు సేల్స్ మెన్ కావలెను. ఆసక్తి గలవారు షోరూం పనిదినములలో రెజ్యూమ్ మరియు ఆధార్ కార్డు జిరాక్స్‌తో షోరూం నందు సంప్రదించ వలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత. (పోస్టులు ఖచ్చితంగా కేవలం కాకినాడ అర్బన్ మరియు రూరల్ వారికి మాత్రమే) ఫోన్: 0884-2365878, 2378907, 6690455, 2385050 [R-15420]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్

నాలుగు లైన్లకు రూ. : 400/-
అదనపు లైనుకు రూ. : 90/-
GST 5% Extra

రీజనల్ సెంటర్లు - రాజమండ్రి - 9010224454, 9951602906, 9010120345, 9705754205
కాకినాడ - 90101 11140, 90109 67896, పిఠాపురం - 99516 02838,
తుని - 90109 67896, జగ్గంపేట - 98497 16488, యానాం - 90101 11140,
అమలాపురం - 9705347414, 9705346456, 9848648081, 9010299082,
మండపేట : సెల్ : 99516 02941, 08855-233559,
రామచంద్రపురం : సెల్ : 99516 02936

సర్వే నెం.264, ADB రోడ్, రాజానగరం. ఫోన్స్: 0883-2483010